మానుకోటలో బంగారం దొంగలు పరార్

మహబూబాబాద్, జూన్ 21(నమస్తే తెలంగాణ) : పేదల సొమ్ముతో బంగారం వ్యాపారులు జల్సా చేస్తున్నారు. పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలకు ఆభరణాలు చేయించుకోవడానికి ఇచ్చిన డబ్బులు, బంగారాన్ని కొంత మంది సొంతానికి వాడుకొని వినియోగదారులను మోసం చేస్తున్నారు. ఇలాంటి వారు మానుకోటలో పదుల సంఖ్యలో ఉన్నారు. మహబూబాబాద్ మండలం పర్వతగిరి గ్రామానికి చెందిన మేకల నరేశ్ రెండేళ్ల క్రితం తన భార్యకు నాలుగు తులాల నగలు చేయించడానికి ఓ వ్యాపారిని ఆశ్రయించి, ముందుగా తన వద్ద ఉన్న పాత తులం బంగారంతో పాటు రూ.లక్ష నగదు ఇచ్చాడు. రెండేళ్లు గడిచినా అతడికి ఆభరణాలు ఇవ్వలేదు. పైగా ఆ వ్యాపారి తీసుకున్న తులం బంగారం, రూ.లక్ష నగదు వెనక్కి ఇవ్వాలని నరేశ్ కోరినా ఇవ్వకుండా తిప్పిస్తున్నాడు. దీంతో బాధితుడు పోలీసులను నెల క్రితం ఆశ్రయించగా ఆ వ్యాపారిని పిలిపించి మందలించారు. అయినప్పటికీ నరేశ్‌కు డబ్బులు, బంగారం ఇవ్వకపోవడంతో నరేశ్ కుటుంబ సభ్యులు రోజూ షాపు వద్ద పడిగాపులు కాస్తున్నారు. దీనిపై 'నమస్తే తెలంగాణ' లో బంగారం దొంగలు శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీన్ని గమనించిన జిల్లా కేంద్రంలోని నలుగురు బంగారం వ్యాపారులు తమ షాపులు, ఇళ్లకు తాళాలు వేసి పరారయ్యారు. ఇలా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన అనేక మంది దగ్గర పాత బంగారం, డబ్బులు వసూలు చేసి రూ.కోట్లలో స్వాహా చేస్తున్నారు. ఇలాంటిబాధితులు వందలాది మంది ఉన్నారు. ఇప్పటికైనా మిగతా బంగారం వ్యాపారులంతా కలిసి ఇలాంటి దొంగ వ్యాపారులను తరిమికొట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. పోలీసులు కూడా వ్యాపారులకు కౌన్సెలింగ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

బయ్యారంలో మంత్రి పొంగులేటి పర్యటన

బీఆర్ఎస్ హయాంలో మంజూరైన రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌రెడ్డి

బయ్యారం, జూన్ 21 : మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శనివారం పర్యటించారు. కంబాలపల్లి, బయ్యారం గ్రామాల్లో ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు అందజేసి, పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కొత్తపేటలో రూ.3కోట్లతో హాస్టల్ భవన నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

బీఆర్ఎస్ హయాంలో మంజూరైన పనులకు శంకుస్థాపన

మండలంలో గొల్లగూడెం నుంచి అనంతారం వరకు రూ.9.25 కోట్ల(ఎస్టీ ఎస్‌డీఎఫ్ 2023-24) వ్యయంతో చేపట్టిన బీటీ రోడ్డు, హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేశారు. అయితే, బీఆర్ఎస్ హయంలో మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ కవిత, ఎమ్మెల్యే హరిప్రియానాయక్ ఈ రోడ్డు పనులకు గతంలోనే శంకుస్థాపన చేశారు. కాగా, మంత్రి పర్యటన సందర్భంగా తమకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, ఏజెన్సీలో గిరిజనేతరులకు పోడు పట్టాలు ఇవ్వాలని, రుణమాఫీ చేయాలని పలువురు వినతిపత్రాలు అందజేశారు.అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కే వీర బ్రహ్మచారి, ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్డీవో పీడీ మధుసూదనరాజు, డీపీవో హరిప్రసాద్, బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, హౌసింగ్ పీడీ రాజయ్య పాల్గొన్నారు.

దళితుల నిరాశ

ఆవిష్కరణ కోసం ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం

మంత్రి పొంగులేటి రాక కోసం ఎదురు చూసిన దళితులు నిరాశచెందారు. మండలంలోని సింగారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో దళితులు, గ్రామస్తులు కలిసి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అయితే, విగ్రహ ఆవిష్కరణ కోసం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వస్తున్నట్లు ఏర్పాట్లు చేశారు. సమయాభావంతో మంత్రి విగ్రహాన్ని ఆవిష్కరించలేదు. దీంతో ఆశగా ఎదురు చూసిన గ్రామస్తులు, దళితులు నిరాశ చెందారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
jobs Apply Now!
★ఉమ్మడి వరంగల్ జిల్లాలో 10th, ఇంటర్, డిగ్రీ పాసైనవారు అర్హులు. ఆకర్షణీయమైన జీతం రూం+భోజనం ఫ్రీ, ఇన్సెంటివ్స్ కలవు. సెల్: 7337378927, 7842425065.
NTW-337101

★ఎలాంటి విద్యార్హత లేకున్నా ఫర్వాలేదు. మంచి వాక్చాతుర్యం కలిగినవారు మా సంస్థలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం. 7981217883.
NT-325336

WATER PROOFING
★శ్రీ వెంకటేశ్వర వాటర్ ప్రూఫింగ్ః వాటర్ లీకేజీ టెక్నీషియన్ నిర్ధారించి చేయబడును. ఓల్డ్ & న్యూ బిల్డింగ్ సొల్యూషన్స్- SS కన్స్ట్రక్షన్స్, Wgl.ప్రొ. శ్రీకాంత్ 9014012652.
NTW-336940

BUSINESS OFFER
★Need Monthly Returns? Get your Own International Capital Market Trading Account. Profit Sharing/Fixed Returns, Safe & Secure. 6301859174.
NT-325295

శ్రీలక్ష్మీగణపతి రియల్ ఎస్టేట్స్
★రామన్నపేట : 97 గజాలు, 26 Laks, 60 గజాలు G+1, 204 G+2 80 Laks, 204 G+1, 1.65 Cr, 204 OPలో 65 Laks, G+2, 1.50 Cr, 97 జాలు, 150 గజాలు, 65Laks, 450 గజాలు- G+2, 3.65 Cr, 8096104080, 9912244025, 120 గజాలు 75 Laks.
NTW-336944

CHANGE OF NAME
I, PALLEBOINA BHAGYA W/o Komuraiah, aged 54 years, R/o H.No. 3-5/2, Laxmipuram (V), Parkal (M), Hanumakonda (D), Telangana 506164. I have changed my name to PALLEBOINA BHAGYAMMA, W/o KOMURAIAH for all future purposes.

CHANGE OF NAME
★I, AYASHIA BEGUM (Old Name) R/o 19-11-73, Shambhunipet, Post Rangashaipet, Warangal, TG. I have changed my name from AYASHIA BEGUM to AASHA SULTHANA (New Name) W/o MOHAMMED AHMED KHAN for all purposes.
NTW-000

BOOK STALL & XEROX SALE
★An Reputed Book Stall & Xerox Shop for Sale. Near Nayeemnagar, Opp. to Police Head Quarters, Hanamkonda. Cont: 8074797209.
NTW-6715

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

తొర్రూరు : విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గార్ల : మండల కేంద్రంలో..

గూడూరు : బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో..

జయశంకర్ సార్‌కు ఘన నివాళి

మహబూబాబాద్ రూరల్ : మాట్లాడుతున్న వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు

మహబూబాబాద్ రూరల్/ తొర్రూరు/ గార్ల/ గూడూరు, జూన్ 21: ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని శనివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహబూబాబాద్ పట్టణంలోని బస్టాండ్ ఏరియాలో వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయశంకర్ విగ్రహాన్ని అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు డోలి సత్యనారాయణ ఆవిష్కరించారు. నేటి యువత జయశంకర్ ఆశయాలను సాధించేలా పోరాటాలు చేయాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, పట్టాభి లక్ష్మయ్య, శంతన్ రామరాజు, ఎండీ ఫరీద్, పరమాత్మాచారి, శ్రీశైలం, రమేశ్ పాల్గొన్నారు. అలాగే, తొర్రూరు పట్టణంలోని అన్నారం రోడ్డులో ఉన్న జయశంకర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు. విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, తొర్రూరు బీఆర్ఎస్ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్ రెడ్డి, సీనియర్ నాయకులు ఈనెపల్లి శ్రీనివాస్, రాయిశెట్టి వెంకన్న, మయూరి వెంకన్న, అమ్మపురం మాజీ సర్పంచ్ కడెం యకయ్య, యాకమల్లు పాల్గొన్నారు. గార్లలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో జయశంకర్ సార్ వర్ధంతిని నిర్వహించారు. విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, నాయకులు గాజుల గణేశ్, సక్రు, యాకూబ్ పాషా, శ్రీను, ప్రభాకర్, కిరణ్, రాములు, చంద్రశేఖర్ పాల్గొన్నారు. గూడూరు మండలంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ వైస్ ఎంపీపీ ఆరె వీరన్న ఆధ్వర్యంలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, టౌన్ అధ్యక్షుడు చీదురు వెంకన్న, నాయకులు కతార్‌సింగ్, రహీం, బోడ ఎల్లయ్య, నాగరాజు, రాములు, శ్రీహరి, రాములు, సతీశ్, రాంచందర్, రవి పాల్గొన్నారు.

చెట్ల పొదల్లో పుర్రె, ఎముకలు

మహబూబాబాద్ రూరల్, జూన్ 21 : మండల శివారులోని తాళ్లపూసపల్లి రోడ్డులో శనివారం చెట్ల పొదల్లో మనిషి పుర్రె, ఎముకలు కనిపించాయి. రూరల్ ఎస్సై దీపికారెడ్డి కథనం ప్రకారం.. శనిగపురం శివారులో బ్లూకోల్ట్స్ సిబ్బంది పెట్రోలింగ్ చేస్తుండగా ఓ పశువుల కాపరి ఇచ్చిన సమాచారం మేరకు గుట్టల్లోని పొదల్లో మనిషి పుర్రె, ఎముకలు వాటికి ఆనుకుని ఆరెంజ్ గోధుమ రంగు చీర, స్కైబ్లూ రంగు జాకెట్, లైట్ కలర్ శారీ పెట్టికోట్ పడి ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు వాటిని సీజ్ చేశారు. పీసీ హుస్సేన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాలికకు పాము కాటు

మహబూబాబాద్ రూరల్, జూన్ 21 : ఓ బాలికకు పాము కాటు వేసిన ఘటన మండల శివారులో శనివారం రాత్రి చోటు చేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. వేంనూరుకు చెందిన రమేశ్, సునీతల కుమార్తె శ్రీదేవి రాత్రి టాయ్‌లెట్‌కు బయటకు వెళ్లింది. ఈ క్రమంలో చీకట్లో బాలిక కాలును పాము కాటు వేయడంతో గట్టిగా కేకలు వేసింది. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఏరియా దవాఖానకు తరలించారు.

విద్యుదాఘాతంతో బర్రె మృతి

డోర్నకల్, జూన్ 21 : విద్యుదాఘాతంతో బర్రె మృతి చెందిన ఘటన ఉయ్యాలవాడ గ్రామంలో శనివారం చోటు చేసుకున్నది. గ్రామానికి చెందిన రైతు తాళ్లూరి సత్యనారాయణ బర్రె పశుగ్రాసానికి వెళ్లి అతడి వ్యవసాయ క్షేత్రంలో తెగిపడిన విద్యుత్ తీగలకు తగిలింది. దీంతో షాక్‌కు గురై అక్కడిక్కడే మృతి చెందింది. బర్రె విలువ రూ. 80 వేలు ఉంటుందని బాధిత రైతు తెలిపాడు.

పెనుగొండలో ఆవు..

కేసముద్రం : మండలంలోని పెనుగొండలో విద్యుదాఘాతంతో ఆవు మృతిచెందింది. గ్రామానికి చెందిన ముదిగిర బీరయ్య ఆవు మేతకు వెళ్లగా విద్యుత్ తీగ తగలడంతో షాక్‌కు గురై మృతిచెందింది. ఆవు మృతితో సుమారు రూ.40వేల ఆర్థిక నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు వాపోయాడు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

గార్ల, జూన్ 21 : అక్రమంగా నిల్వ చేసిన 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు శనివారం పట్టుకున్నారు. ఏఎస్సై రవీందర్ కథనం ప్రకారం.. సూర్య తండాలో భూక్యా వెంకట్‌రాం ఇంట్లో అక్రమంగా 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం నిల్వలు ఉన్నాయనే సమాచారం మేరకు సివిల్ సప్లయ్ అధికారులు, పోలీసులు రైడ్ చేసి పట్టుకున్నారు. బియ్యం కొనుగోలు చేసిన నిందితులు పరారీలో ఉన్నారు. వెంకట్‌రాంపై కేసు నమోదు చేసి, బియ్యాన్ని ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించారు.

పాఠశాలకు దాతల సహకారం

ఇనుగుర్తి, జూన్ 21 : మండలంలోని రాముతండా ప్రాథమిక పాఠశాలకు ధరావత్ నరసింహ రూ.5వేల విలువైన బీరువాను శనివారం అందజేశారు. ఆయనతో పాటు తండాకు చెందిన బానోత్ వాల్య, జరుపున స్వరూప, భూక్యా బిచ్చ, గుగులోత్ హుస్సేన్ రూ.12వేల విలువ గల ఫర్నిచర్, బుక్స్‌ను పాఠశాలకు అందజేశారు. అలాగే, మీటు నాయక్ రాముతండా పంచాయతీకి రూ.5వేల విలువగల రిజిస్టర్లు అందించారు. దీంతో దాతలను తండావాసులు అభినందించారు.

హత్య కేసులో నలుగురి అరెస్టు

పరారీలో మరొకరు

అరెస్టు చూపుతున్న డీఎస్పీ కృష్ణకిశోర్, మరిపెడ సీఐ రాజ్‌కుమార్, సీరోలు ఎస్సై నగేశ్

కురవి(సీరోలు), జూన్ 21 : భూవివాదంతో వ్యక్తిని చంపిన కేసులో నలుగురిని అరెస్టు చేసినట్లు తొర్రూరు డీఎస్పీ కృష్ణకిశోర్ తెలిపారు. సీరోలు పోలీస్ స్టేషన్‌లో శనివారం వివరాలు వెల్లడించారు. సీరోలుకు చెందిన వల్లపు లింగయ్యకు ఇద్దరు భార్యలున్నారు. మొదటి భార్య మాణిక్యమ్మకు ముగ్గురు కుమార్తెలు సింగనబోయిన రమ, బండారి ప్రమీల, ఎల్లావుల లక్ష్మి, కుమారుడు వల్లపు కృష్ణ ఉన్నారు. మొదటి భార్య చనిపోయిన తర్వాత లింగయ్య నర్సమ్మను వివాహం చేసుకున్నాడు. ఆమెకు ఇద్దరు కుమారులు వల్లపు మహేశ్, వల్లపు నరేశ్ ఉన్నారు. తండ్రి లింగయ్యకు గ్రామంలో 16 ఎకరాల భూమి ఉంది. ఇద్దరి భార్యల కుమారులకు 16 ఏళ్ల క్రితం భూమిని పంచి ఇచ్చాడు. అప్పటి నుంచి రెండో భార్య కుమారులు తమకు తక్కువ భూమి ఇచ్చావని తండ్రితో తరచూ గొడవపడుతున్నారు. ఈ నెల 18న వల్లపు లింగయ్య పెద్ద భార్య కొడుకు కృష్ణ, అల్లుడు ఎల్లావుల గోపాల్‌రావు పొలాన్ని దున్నుతుండగా వల్లపు నరేశ్ వచ్చి పొలం దున్నవద్దని గొడవపడ్డాడు. అనంతరం ఇంటికి వెళ్లి భార్య సౌందర్య, తల్లి నర్సమ్మతోపాటు అన్న వల్లపు మహేశ్, కాంపల్లి గ్రామానికి చెందిన నున్న వీరన్నలను పొలం వద్దకు తీసుకొచ్చాడు. అక్కడ వల్లపు కృష్ణ, లింగయ్యతో గొడవపడ్డారు. ఈ క్రమంలో కత్తితో వల్లపు కృష్ణను పొడిచాడు. తండ్రి లింగయ్య అడ్డుకోగా అతడిని గాయపరిచాడు. శనివారం ఉదయం సీరోలు శివారులో సత్యమాత ఆలయం వద్ద హైదరాబాద్‌కు వెళ్లేందుకు వల్లపు నరేశ్, వల్లపు నర్సమ్మ, వల్లపు సౌందర్య, నున్న వీరన్న సిద్ధంగా ఉండగా ఎస్సై నగేశ్ సిబ్బందితో కలిసి పట్టుకున్నట్లు డీఎస్పీ కృష్ణకిశోర్ తెలిపారు. నలుగురిని అరెస్టు చేసి, కోర్టులో హాజరుపరిచినట్లు చెప్పారు. కేసులో ఉన్న వల్లపు మహేశ్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. హత్యకు ఉపయోగించిన కత్తి, సెల్ ఫోన్, బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు ఛేదించిన మరిపెడ సీఐ రాజ్ కుమార్, సీరోలు ఎస్సై నగేశ్, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

నర్సింగ్ కాలేజీ విద్యార్థులకు అస్వస్థత

హాస్పిటల్‌కు తొమ్మిది మంది తరలింపు

చికిత్స పొందుతున్న విద్యార్థినులు

మహబూబాబాద్ రూరల్, జూన్ 21 : మహబూబాబాద్ పట్టణంలోని నర్సింగ్ కళాశాలలో 9మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. శనివారం ఉదయం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారు నర్సింగ్ కళాశాల విద్యార్థులకు మొలకలను (పెసర విత్తనాలు) బ్రేక్‌ఫాస్ట్‌కు ముందు అందజేశారు. అవి తిన్న తర్వాత నర్సింగ్ విద్యార్థులు యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో మధ్యాహ్న సమయంలో తొమ్మిది మంది విద్యార్థినులకు కడుపు నొప్పి వచ్చి అస్వస్థతకు గురయ్యారు. కేర్‌టేకర్‌కు సమాచారం ఇవ్వడంతో స్థానిక ఏరియా వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై డాక్టర్ రాంరెడ్డిని వివరణ కోరగా.. విద్యార్థినులు తిన్న మొలకలు సరిగా జీర్ణం కాక పోవడం వల్ల కడుపులో నొప్పి వచ్చిందని, వారికి చికిత్స అందిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం వారి ఆరోగ్యం బాగానే ఉందని, విశ్రాంతి తీసుకుంటే నయమవుతుందని తెలిపారు.

కళ్లెపు సతీశ్ కుమార్‌కు అవార్డు

అవార్డు అందుకుంటున్న కళ్లెపు సతీశ్ కుమార్ గౌడ్

డోర్నకల్, జూన్ 21 : గొల్లచర్లకు చెందిన హ్యూమన్ రైట్స్ కమిషన్ జాయింట్ సెక్రటరీ కళ్లెపు సతీశ్ కుమార్ గౌడ్‌కు జైఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారి అవార్డు దక్కింది. ఈ మేరకు సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ త్యాగరాయ గానసభలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనకు అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

'రోడ్డు వెడల్పు తగ్గించాలి'

కేసముద్రం, జూన్ 21 : కేసముద్రం మున్సిపాలిటీలో చేపడుతున్న రోడ్డు వెడల్పును తగ్గించాలని కోరుతూ చిరువ్యాపారులు మండల కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ నుంచి మున్సిపాలిటీ కార్యాలయం వరకు శనివారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ వంద ఫీట్ల రోడ్డు నిర్మించడం వల్ల ఇరువైపులా ఇండ్లు కోల్పోవాల్సి వస్తున్నదన్నారు. నాయకులు, ధనికుల ఇండ్ల వద్ద తక్కువ వెడల్పు చేస్తూ పేద, మధ్యతరగతి ప్రజలు ఉంటున్న ప్రాంతాల్లో ఎక్కువ వెడల్పు చేయడం సరికాదన్నారు. ప్రజలకు నష్టం కలుగకుండా అన్ని ప్రాంతాల్లో ఒకేలా రోడ్డు వెడల్పు చేయాలన్నారు. సామల నర్సయ్య, రేణుకుంట్ల సుధాకర్, శ్రీకర్, కొమురయ్య, రాంచంద్రారెడ్డి, మాద రమేశ్, మోహన్‌రావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఉపాధి హామీ కూలీలు

అవినీతిపై ఉపాధి కూలీల ధర్నా

గార్ల, జూన్ 21 : మండలంలోని మద్దివంచ గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ ఎంపీడీవో కార్యాలయం ఎదుట కూలీలు శనివారం ధర్నా నిర్వహించారు. ఉపాధి హామీ పనుల్లో రూ.7.8 లక్షలను ఫీల్డ్ అసిస్టెంట్లు మేట్లు స్వాహా చేశారని ఆరోపించారు. అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు రావాల్సిన డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

మహబూబాబాద్ రూరల్ : మాట్లాడుతున్న కవి జయరాజ్

తొర్రూరు : పోలీస్‌స్టేషన్‌లో యోగా చేస్తున్న పోలీసులు

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్, జూన్ 21 : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయాలు, విద్యాసంస్థల్లో యోగాసనాలు వేశారు. మహబూబాబాద్‌లోని జూనియర్ కళాశాల మైదానంలో ఉషోదయ వాకర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కవి జయరాజ్ హాజరై యోగాసానాలు చేయించారు. కార్యక్రమంలో పాలబిందెల మల్లయ్య, పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వేవి రెడ్డి, నెహ్రూ నాయక్, మార్నేని వెంకన్న, సదానందం పాల్గొన్నారు. అలాగే, జిల్లా కేంద్రంలోని గిరిజన భవనంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ప్రారంభించి, యోగాసానాలు వేశారు. డీఎంహెచ్‌వో రవి రాథోడ్, హరిప్రసాద్, కిరణ్ కుమార్ పాల్గొన్నారు. జిల్లా కోర్టులో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ, ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి స్వాతి మురారి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కృష్ణతేజ్, నరేశ్‌కుమార్, కేశవరావు, వెంకటయ్య, సత్యనారాయణ, ప్రభాకర్ పాల్గొన్నారు. తొర్రూరులోని డీఎస్పీ కార్యాలయం ఆవరణలో జరిగిన యోగా కార్యక్రమంలో డీఎస్పీ కృష్ణ కిశోర్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలో పోలీసు సిబ్బంది యోగాసనాలు వేశారు. తొర్రూరు సీఐ గణేశ్, ఎస్సైలు ఉపేందర్, రాజు, రమేశ్, సంతోష్, కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే, గూడూరు పోలీస్‌స్టేషన్‌లో సీఐ సూర్యప్రకాశ్, మరిపెడ స్టేషన్‌లో సీఐ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దవంగర మండలంలోని వడ్డెకొత్తపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం శేషవల్లి, డోర్నకల్ మండలం కన్నెగుండ్ల జడ్పీహెచ్ఎస్‌లో ఎంఈవో అంగోత్ లక్ష్మా, నెల్లికుదురు మండలం మేచరాజుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ హెచ్ఎం జే మంగతాయి, చిన్నగూడూరులోని ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో రామారావు, ఇన్‌చార్జి హెచ్ఎం రహమాన్, సీరోలులోని ఏకలవ్య మోడల్ స్కూల్‌లో తహసీల్దార్ పున్నంచందర్, ఎంపీడీవో మహ్మద్ గౌస్, కురవి మండలం నేరెడలోని మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ వై శ్రీకాంత్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు.

ఇన్‌స్పైర్ అవార్డుకు నామినేషన్ ప్రారంభం

మహబూబాబాద్ రూరల్, జూన్ 21 : ఈ విద్యా సంవత్సరానికి ఇన్‌స్పైర్ అవార్డుకు ఆన్‌లైన్ నామినేషన్ ప్రారంభమైనట్లు జిల్లా సైన్స్ అధికారి అప్పారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిషత్, కేజీబీవీ, మోడల్ పాఠశాలల్లో 6 నుంచి 12వ తరగతి చదువుతున్న విద్యార్థులు నామినేషన్‌కు అర్హులని, ప్రతి పాఠశాల నుంచి ఐదు నామినేషన్లు పంపాలని సూచించారు. ప్రాజెక్టు ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ నెల 23న టీ శాట్‌లో నిర్వహించే లైవ్ ఓరియంటేషన్ పోగ్రామ్‌ను విద్యార్థులు వీక్షించేలా హెచ్ఎంలు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పూర్తి వివరాలకు 98495 98281 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

జమాల్‌ను పరామర్శిస్తున్న రెడ్యానాయక్

డోర్నకల్, జూన్ 21: పెరుమాండ్ల సంకీస గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పఠాన్ జమాల్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ శనివారం ఆయనను పరామర్శించారు. జమాల్ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ ధరంసోత్ బాలూ నాయక్, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కత్తెరశాల విద్యాసాగర్, బీఆర్ఎస్ నాయకులు కాసం వెంకన్న, మంద వీరారెడ్డి, తుమ్మ వెంకటరెడ్డి, శెట్టి అమరేందర్, రంగాచారి, వీరన్న ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి..

కేసముద్రం : మండలంలోని గాంధీపురం గ్రామానికి చెందిన అనుమాండ్ల అంతమ్మ(90) మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ పరామర్శించారు. అంతమ్మ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నీలం దుర్గేశ్, కముటం శ్రీనివాస్, గుగులోత్ వీరునాయక్, సట్ల వెంకన్న, రడం శ్రీనివాస్, వేం సంపత్‌రెడ్డి ఉన్నారు.

పంచాయతీ కార్యదర్శి వేధిస్తున్నాడు

దివ్యాంగుడి ఆవేదన


మాట్లాడుతున్న రమేశ్ దంపతులు

మరిపెడ, జూన్ 21: తండ్రి మరణాంతరం వారసత్వంగా ఉన్న స్థిరాస్తిని తన పేరుపై మార్చుకునేందుకు పంచాయతీ కార్యదర్శి డబ్బులు తీసుకొని తనపైనే కేసు పెట్టి, చిత్ర హింసలకు గురిచేస్తున్నాడని మరిపెడ మండలం రాంపురం గ్రామానికి చెందిన దివ్యాంగుడు భూక్యా రమేశ్ దంపతులు శనివారం ఆరోపించారు. ఈ మేరకు వారు విలేకరులతో మాట్లాడుతూ మ్యుటేషన్ కోసం కొత్తగా పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన బూర అజయ్‌ను కలిసినప్పుడు రూ.10 వేలు లంచం డిమాండ్ చేశాడన్నారు. దీంతో ఆయనకు రూ.4,500 డబ్బు రూపంలో, ఫోన్ పే ద్వారా ఆయన సతీమణి ఖాతాకు రూ.500 పంపించినట్లు తెలిపారు. పని పూర్తయ్యాక మిగతా రూ.5వేలు ఇవ్వలేదనే కోపంతో ఆయన యూజర్ ఐడీతో నేనే మ్యుటేషన్ చేసుకున్నానని పోలీసులకు ఫిర్యాదు చేశాడన్నారు. మళ్లీ ఫోన్ చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. సంబంధిత అధికారులు స్పందించి, తనకు న్యాయం చేయాలని కోరాడు.

తొర్రూరులో డబుల్ బెడ్రూం ఇండ్ల ముట్టడి

వెంటనే పంపిణీ చేయాలని మహిళల డిమాండ్
45 రోజుల్లో ఇస్తామని అధికారుల హామీ

మహిళలతో చర్చిస్తున్న రెవెన్యూ, పోలీస్ అధికారులు

తొర్రూరు, జూన్ 21 : డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ పలువురు పేద మహిళలు సీపీఎం ఆధ్వర్యంలో ఇండ్లను ముట్టడించిన ఘటన శనివారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో జరిగింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తొర్రూరు పట్టణంలోని గోపాలగిరి రోడ్డులో 280 డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించింది. ఇప్పటికీ వాటిని అర్హులైన పేదలను గుర్తించి పంపిణీ చేయకపోవడంతో సీపీఎం ఆధ్వర్యంలో పలువురు మహిళలు పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద నాలుగు రోజులుగా రిలే నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. శనివారం వారు గోపాలగిరి రోడ్డులోని డబుల్ బెడ్రూం ఇండ్లను ముట్టడించారు. వెంటనే ఇండ్లు పంపిణీ చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇండ్లకు తాళాలు వేసి నిరసన చేపట్టారు. రెవెన్యూ, పోలీస్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని సీపీఎం నాయకులు, మహిళలతో చర్చించారు. 45 రోజుల్లోగా అర్హులైన పేదలను గుర్తించి డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో నిరసనను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ గణేష్, తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ నిజాముద్దీన్, అధికారులు శ్రీనివాస్, రాజు, యాకూబ్, మంజుల, ఉపేంద్ర, కల్యాణి, వీరమ్మ, జమిళ, రేణుక, భవాని, లింగమ్మ, విజయ, పద్మ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

తొర్రూరు, జూన్ 21 : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్ సూచించారు. శనివారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. గ్రామాల్లో ఆశవర్కర్లు, ఏఎన్ఎంలు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. అన్ని హెల్త్ సెంటర్లలో పరికరాలు, మందులు సిద్ధంగా ఉన్నాయన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధీర్‌రెడ్డి, సీహెచ్‌సీ సూపరింటెండెంట్ సుగుణాకర్ రాజు, డాక్టర్లు రమేశ్, గిరిప్రసాద్, జ్వలిత, మానస, నందన, మీరాజ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విద్యాసాగర్, హెల్త్ ఎడ్యుకేటర్ కేవీ రాజు పాల్గొన్నారు.

పాఠశాలలో ఉపాధ్యాయుల నిరసన

నెల్లికుదురు, జూన్ 21 : ప్రాథమిక పాఠశాలలు మనగడ సాధించాలంటే గురుకులాల్లో ప్రవేశాలు 5వ తరగతిలో కాకుండా 6వ తరగతిలో చేపట్టాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ మేరకు మండలంలోని వావిలాల ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం భోజన విరామ సమయంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఇలాగే కొనసాగితే భవిష్యత్‌లో ప్రైమరీ స్కూళ్లలో ఐదో తరగతి కనుమరుగయ్యే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం కరుణకార్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, సంతోశ్, నవీన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూల్ బస్సు మా తండాకు రావద్దు

బస్సును నిలిపివేసిన విద్యార్థులు

కేసముద్రం, జూన్ 21: ప్రైవేట్ పాఠశాల బస్సు మా తండాకు రావద్దంటూ కేసముద్రం మండలంలోని మాత్రు తండాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు శనివారం బస్సును అడ్డుకున్నారు. కేసముద్రానికి చెందిన ఈ పాఠశాల బస్సు తండాకు వస్తుండడంతో ఎక్కువ మంది ప్రభుత్వ బడికి వెళ్లడం లేదని, దీంతో ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు, తల్లిదండ్రులు బస్సును నిలిపివేశారు.